# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం | 24 | మే | 2025 | పేజీలు: 3


## క్షయ వ్యాధి (టిబి) నివారణకు కృషి చేయాలి

టీబి ముక్తభారత్ గోడ ప్రతుల ఆవిష్కరణ ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

2





# బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు

## కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే23 ,( ప్రజాజ్యోతి)** జిల్లాలో బాల్యవివాహాలకు పూర్తి స్థాయిలో నియంత్రించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బాల్యవివాహాల నిర్మూలన, లింగ నిర్ధారణ పరీక్షల నిషేధం, మాదక ద్రవ్యాల నిర్మూలన, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కారం, ఇసుక అక్రమ రవాణా, మున్సిపల్ అంశాలు, రహదారి భద్రత, రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు పంపిణి తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో బాల్యవివాహాల నియంత్రణకు చర్యలు చేపట్టాలని సూచించారు. గత రెండు సంవత్సరాలలో జిల్లాలో 29 బాల్య వివాహాలను అడ్డుకున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు జరుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత అధికారులు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, బాల్య వివాహాలను ప్రోత్సహించినవారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తరచూ గ్రామాలను సందర్శిస్తూ మళ్ళీ వివాహం జరపకుండా చూడాలన్నారు. సంబంధిత ..మిగతా 2లో





## సమాజ నిర్మాణంలో విద్యార్థులను నిలిపేదశలో ఉపాధ్యాయులదె కీలకపాత్ర

ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ శిబిరంలో ఖానాపూర్ ఎం ఎల్ ఎ వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి

2

## సింగరేణి ప్రాంతంలో అందరినీ పట్టభద్రులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

సింగరేణితో అంబేద్కర్ యూనివర్సిటీ చర్చలు త్వరలో పూర్తి

కార్యాచరణతో ఎ.ఓ.యు అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఘంటా చక్రపాణి

సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్



2




## సింగరేణి ప్రాంతంలో అందరినీ పట్టభద్రులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

**సింగరేణితో అంబేద్కర్ యూనివర్సిటీ చర్చలు**

**త్వరలో పూర్తి కార్యాచరణతో ఎ.ఓ.యు**

**అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి**

**సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

**రామకృష్ణాపూర్, మే 23, (ప్రజాజ్యోతి):** సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు, సమీప గ్రామాలకు చెందిన అందరికీ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా విద్యా అవకాశాలు అందిస్తూ అందరినీ విద్యలో పట్టభద్రులుగా తీర్చిదిద్దడానికి బృహత్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి, సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచనపై కార్మికులను, వారి కుటుంబ సభ్యులను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు ఉన్న అవకాశాలపై శుక్రవారం హైదరాబాద్ లోని సింగరేణి భవన్ లో చర్చించారు. సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ యూనివర్సిటీ వారి నిర్వహణలో పెద్ద ఎత్తున విద్యా బోధనకు గల అవకాశాలపై చర్చించారు. త్వరలోనే సమగ్ర ప్రణాళిక రూపొందించి, అంబేద్కర్ యూనివర్సిటీతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు వారు తెలిపారు. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలను చేపడుతూ మంచి పేరు సాధించిందని కార్మికులు, సమీప గ్రామాల ప్రజల విద్యాభివృద్ధికి తోడ్పడితే అది అన్నిటికన్నా పెద్ద సంక్షేమ కార్యక్రమం అవుతుందన్నారు. సింగరేణి వ్యాప్తంగా బోధనకు అనుకూలమైన భవనాలను కేటాయిస్తే ఓపెన్ యూనివర్సిటీ ద్వారా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు. సింగరేణి వ్యాప్తంగా అందరినీ గ్రాడ్యుయేట్లుగా మార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ప్రాజెక్టు ప్రభావిత, నిర్వాసిత ప్రజలకు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా డిగ్రీలు, పోస్ట్ గ్రాడ్యుయేషన్ వంటి కోర్సులు చదివేందుకు సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహాయం అందించవచ్చన్నారు. అనంతరం సింగరేణి ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుల్లో కొందరు ఉన్నత విద్యార్హతలు కలిగి ఉన్నప్పటికీ, ఎక్కువమంది హైస్కూల్, ఇంటర్మీడియట్ వరకు మాత్రమే చదివి ఉన్నారని, పై చదువులు చదవాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ అవకాశాలు లేక బాధ పడుతున్నారని, అటువంటి వారి కోసం అంబేద్కర్ యూనివర్సిటీ ద్వారా సింగరేణి వ్యాప్తంగా స్టడీ సెంటర్లను ఏర్పాటు చేసి పై చదువులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశం సింగరేణి సంస్థకు ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. సింగరేణి సంస్థలో ప్రస్తుతం వివిధ హోదాల్లో పనిచేస్తున్న అధికారులు చాలా మంది ఓపెన్ యూనివర్సిటీ ద్వారా పట్టాలను సాధించారని తెలిపారు. తొలిసారిగా సింగరేణి సంస్థను సందర్శించిన వైస్ ఛాన్స్ లర్ ఘంటా చక్రపాణిని, ఛైర్మన్, అధికారులు ఘనంగా సన్మానించారు. ఓపెన్ యూనివర్సిటీ నుండి రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్.విజయ కృష్ణ రెడ్డి, డైరెక్టర్ (అకాడెమిక్) ప్రొఫెసర్ పుష్ప ఘంటా చక్రపాణి, డైరెక్టర్ (యూ జీ సీ–డీ ఈ బీ ఎఫైర్స్) ప్రొఫెసర్ పల్లవి కబ్డే, పీ ఆర్ ఓ డాక్టర్ వేణుగోపాల్, సింగరేణి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్.డి.ఎం.సుభాని, జీఎం (హెచ్ ఆర్ డి) రఘుపతి, జీఎం (మార్కెటింగ్)ఎన్.వి రాజశేఖర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు

**మొదటి పేజీ తరువాయి...**



బాలబాలికలకు మెరుగైన విద్యను అందించాలన్నారు. జిల్లాలో స్కానింగ్ కేంద్రాలు, రోగ నిర్ధారణ పరీక్షల కేంద్రాలను తనిఖీలు చేస్తూ, కేంద్రాలలో పనిచేస్తున్న వారి అర్హత పత్రాలను వైద్య శాఖ అధికారులు సరిచూడాలన్నారు. స్కానింగ్ కేంద్రాల్లో లింగ నిర్ధారణ పరీక్షలు జరిపేవారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆర్ఎంపి లు ప్రథమ చికిత్స తప్ప, ఏ ఇతర చికిత్సలను చేయకుండా నియంత్రించాలని ఆదేశించారు. నిర్మల్ జిల్లాను మత్తు పదార్థాల రహిత జిల్లాగా మార్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, నాటు సారా ఇతర నిషేధిత పదార్థాల అక్రమ రవాణాను గుర్తించి, కేసులు నమోదు చేయాలన్నారు. విద్యా సంస్థల 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్ అమ్మకాలను నిషేధించాలని అన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా విద్యా సంస్థల్లో అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, అధిక ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించాలన్నారు. తరచూ ప్రమాదాలు సంభవించే ప్రదేశాల్లో సూచికల బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు ఏర్పాటు చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేసి ప్రమాదాలు నియంత్రించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కేసుల విచారణ వేగవంతంగా ఉండాలన్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు చేపట్టేలా అధికారులను ఆదేశించారు. నకిలీ వ్యవసాయ విత్తనాల అమ్మకానికి అడ్డుకట్ట వేయాలని వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు ఎరువులు, విత్తనాల దుకాణాలు తనిఖీలు చేయాలనీ అన్నారు. విత్తనాల నాణ్యతపై అనుమానాలు ఉంటే నాణ్యతా పరీక్షలకు పంపాలని, నిషేధించిన విత్తనాలు, పురుగుల మందుల వాడకంపై నిషేధం పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందులు విక్రయించిన దుకాణదారులు, డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో నియంత్రించాలని, రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ రవాణాను అరికట్టాలన్నారు. అక్రమంగా ఇసుక త్రవ్వకాలు చేపట్టినా, నిల్వ ఉంచిన, రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలన్నారు. గృహ, ఇతర నిర్మాణాల అవసరాలకు రుసుములు చెల్లించి, రసీదులు పొందిన వారికి మాత్రమే ఇసుకను సరఫరా చేయాలన్నారు. అనంతరం ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్య వివాహాలను నిరోధించడానికి సంక్షేమ, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేస్తాయని అన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామని, త్వరలోనే ట్రాఫిక్, మహిళా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు పటిష్ఠ చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు తనిఖీలు చేస్తూ మత్తుపదార్థాల వాడకాన్ని పూర్తిగా నిరోధిస్తామని తెలిపారు. గంజా, నిషేదిత మత్తుపదార్థాలు వినియోగించిన, రవాణా చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 100 లేదా 8712659599 నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు. అనంతరం గంజా, నిషేదిత మత్తుపదార్థాల నిషేధంపై అధికారులతో కలిసి పోస్టర్లను కలెక్టర్, ఎస్పీ లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీనా, ఉపేంద్ర రెడ్డి, సంక్షేమ, వైద్యారోగ్య, పోలీసు, అబ్కారీ, ఆర్ అండ్ బి, మున్సిపల్, రెవెన్యూ, వ్యవసాయ, విద్యా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**సమాజ నిర్మాణంలో విద్యార్థులను నిలిపేదశలో**

# ఉపాధ్యాయులదే కీలకపాత్ర

**ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ శిబిరంలో ఖానాపూర్ ఎంఎల్ఎ వెడ్మ బొజ్జు పటేల్ వెల్లడి**

**ఖానాపూర్ మే 23 (ప్రజా జ్యోతి )** విద్యార్థులను సమ సమాజంలో ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, ప్రాథమిక దశలో నాణ్యమైన విద్య అందినప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.శుక్రవారం ఉట్నూర్ మండలంలోని లక్కారంలో సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5రోజుల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల సామర్థ్య నిర్మాణం శిక్షణ తరగతుల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందని అన్నారు.విద్యార్థులకు ప్రాథమిక దశలో నాణ్యమైన విద్య అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కోసం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలోనీ మారుమూల గ్రామీణ ప్రాంతాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రణాళిక బద్ధంగా ఉపాధ్యాయులు విద్యను బోధించాలన్నారు.ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. సమస్యల పరిష్కారం కృషి చేస్తామని తెలిపారు.అనంతరం ఇటీవల వెలువడిన సివిల్ ఫలితాల్లో 76వ ర్యాంకు సాధించి సత్తా చాటిన సాయి చైతన్య తల్లికి ఖానాపూర్



ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శాలువాతో సత్కరించి,శుభాకాంక్షలు తెలిపారు.విద్య వల్లనే మనిషికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదువుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి (టిబి)నివారణకు కృషి చేయాలి

**టీబి ముక్తభారత్ గోడ ప్రతుల ఆవిష్కరణ**

**ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్**

**ఖానాపూర్ మే 23( ప్రజా జ్యోతి)** క్షయ వ్యాధి( టిబి) నివారణకుప్రతి ఒక్కరు కృషి చేయాలని,ఈ వ్యాధిని అరికట్టాలంటే వ్యాధి సోకిన వాళ్లు తగిన జాగ్రత్తలు పాటించాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు.శుక్రవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైద్య శాఖ సిబ్బందితో కలిసి టీబి ముక్త భారత్ కు సంబంధించిన గోడ పత్రులను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.టీబీ వ్యాధి ఓ అంటూ వ్యాధి అని,ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తేనే ఈ వ్యాధిని అరికట్టవచ్చని తెలిపారు.ప్రభుత్వాలు వ్యాధి సోకిన వారికి 1వెయ్యి రూపాయలతో పాటు ఉచిత నిత్యవసర సరుకులు, గిరిజనులకు ప్రత్యేకంగా ప్రయాణ ఖర్చుల నిమిత్తం 750 రూపాయలు అందిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ వ్యాధి నివారణకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ కంట్రోలర్ అధికారిణి డా.సుమలత, జిల్లా టీబీ కో–ఆర్డినేటర్ జాదవ్ సుదర్శన్, టీబీ సూపర్వైజర్ వెంకటేశ్వర్,అంబారావు ల్యాబ్ టెక్నీషియన్ వేణు తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద దళిత ఆడబిడ్డ వివాహానికి ఆర్థిక చేయూతనందించిన గజానంద్ నాయక్

**నార్నూర్ మే 23(ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలోని ఇందిరా నగర్ కు చెందిన నిరుపేద దళిత ఆడబిడ్డ బేలే దత్త కుమార్తె వివాహకిని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలతో పాటు 5000(ఐదు వేల రూపాయలు) ను వివాహానికి ఆర్థిక చేయూతను అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## తడిచిన వరి ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

### భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో మల్లెపూల మధుకర్ గారికి వినతి

**కొమురం భీం ఆసిఫాబాద్ వాంకిడి, మే 23( ప్రజా జ్యోతి)** కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా వారం రోజులుగా అకాల వర్షాలు కురుస్తున్నాయి, రైతులకు చేతికి వచ్చిన వరి ధాన్యము తడిచి ముద్దాయి పోయింది, రైతులు లబోదిబోమని వాపోతున్నారు, ప్రభుత్వము తడిచిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి, జిల్లాలో 34 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యగా ఇప్పటివరకు 3700 టన్నుల మేర కొనుగోలు పూర్తయ్యాయి, ఈ సీజన్లో 60 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం అయితే వర్షాల కారణంగా కల్లల్లో మీరు నిల్వ ఉండడంతో రైతులు తొలగించడానికి నానా పాట్లు పడుతున్నారు, ధాన్యం కాంట పూర్తయిన  ఆరు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదు, తాలు, తేమ, మిల్లులకు తరలించే వరకు కొనుగోలు కేంద్రాల నిర్వహకులదే బాధ్యత అయితే కొన్ని మండలాల్లో మిల్లర్లు కొత్త విషయం స్పష్టత ఇచ్చేదాకా అన్ లోడింగ్ కు ఒప్పుకోవడం లేదని సమాచారం  దాంతో కల్లల్లో ఉన్న ధాన్యం తడుస్తుంది, రైతులు నష్టపోతున్నారు, అందుకని వరి ధాన్యం ఎలాంటి షరతులు లేకుండా మిల్లులలో కొనుగోలు చేయాలని దాంతోపాటు అమ్మిన ధాన్యానికి వచ్చిన డబ్బులని అకౌంట్లో త్వరగా జమ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం గా కోరారు, ఈ కార్యక్రమం దుర్గం దినకర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, జే రాజేందర్  గొడిసెల కార్తిక్  సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఉన్నారు.

# పట్టా భూములపై అటవీశాఖ నిరంకుశత్వం సరికాదు

### ఆదివాసులను భయభ్రాంతులకు గురిచేస్తే ఊరుకోము
### ఆదివాసులకు త్రాగునీటి కష్టాలు తీర్చాలి
### తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం



**ప్రజాజ్యోతి మే 23(చెన్నూరు)** వేమనపల్లి మండలం లోని చామనపల్లి గ్రామంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. దీనికి తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్మ పున్నం ముఖ్య అతిథులుగా హాజరై ముందుగా గ్రామంలోని ఆదివాసిల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ యొక్క గ్రామంలో ఆదివాసి పేదలకు గత కాంగ్రెస్ ప్రభుత్వం సర్వే నంబర్ 67లో వ్యవసాయం చేసుకుంటున్న  భూములకు పట్టాలు మంజూరు చేశారు కానీ అటవీశాఖ అధికారులు ఆ భూములను సాగు చేసుకోనివ్వకుండా రెవెన్యూ భూమిని కూడా అటవీ భూమి అంటూ ఆదివాసులను బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి, ఈ భూమిని వ్యవసాయం చేస్తే మీ పైన కేసులు పెడతామని బెదిరిస్తున్నారని అన్నారు. రెవెన్యూ భూమి పైన అటవీశాఖ అధికారులు పెత్తనం చెలాయిస్తున్నారని, ఇప్పటికే అనేకసార్లు రెవెన్యూ అధికారులకు విన్నవించుకున్న ఏమాత్రం కూడా పట్టించుకోకుండా తమకేమీ సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పందించి రెవెన్యూ భూమి పైన పెత్తనం చెలాయిస్తున్న అటవీశాఖ అధికారుల వేధింపులను ఆపి పేదల భూములను సాగు చేసుకునే విధంగా చూడాలని, అటవీ హక్కు పత్రాలు కలిగిన భూములను ట్రాక్టర్లతో దున్ని వ్యవసాయం చేసుకోమని జిల్లా కలెక్టర్ చెప్పినప్పటికీ అటవీశాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్టుగా ఆదివాసులను భూమి నుండి వెల్లగొట్టడమే లక్ష్యంగా పెట్టుకుని వ్యవహరించడం ఏ మాత్రం కూడా సరికాదని అన్నారు, స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆదివాసీలకు కనీస అవసరాలు కల్పించలేదని అంటే ఈ ప్రభుత్వాలు ఎవరికోసం పనిచేస్తున్నాయని ప్రశ్నించారు, త్రాగడానికి గుక్కెడు నీళ్ల కోసం కిలోమీటర్ల మేర నడిచి పెద్దవాగు నుండి త్రాగునీరు తెచ్చుకొని దాహాన్ని తీర్చుకుంటున్నారు ప్రజా ప్రతినిధులకు ఆదివాసీల ఓట్లతో అవసరం ఉంది కానీ ఆదివాసులకు మాత్రం కనీస అవసరాలు తీర్చే బాధ్యత ఎందుకు లేదని ప్రశ్నించారు ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి ఇక్కడి ఆదివాసీలకు తగు న్యాయం చేయాలని కోరారు, అనంతరం తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం గ్రామ కమిటీని కొమిరెల్లి సాగర్, రెడ్డి కిరణ్ అధ్యక్ష కార్యదర్శులుగ 20 మంది తో కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమురెల్లి చీకటి, కొమురెల్లి మొండి, కొమురెల్లి అంజి, రేగుంట కమల, రెడ్డి మదునక్క, కొమురెల్లి ఓదక్క, మంచాల గౌతమి, మానెపల్లి శంకరమ్మ, కొమురెల్లి నీలిమ, కొమురెల్లి రాజక్క, జంపం మొండి, మెస్రం సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి




### కలల సాకారానికి శ్రమించాలి
### ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి , రామారావు పటేల్



**నిర్మల్ జిల్లా ప్రతినిధి , మే23 (ప్రజాజ్యోతి).** విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని లక్ష్యసాధనకు కృషి చేయాలని ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్ ఉద్ఘాటించారు. నిర్మల్ ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కార్యాలయంలో పదవ తరగతిలో జిల్లాలో ఉత్తమ మార్కుల సాధించిన విద్యార్థుల కోసం శుక్రవారం  ఏర్పాటు చేసిన అభినందన సభలో వారు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ అత్యుత్తమ మార్కుల సాధించిన విద్యార్థులను అభినందించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చడానికి ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. సమాజంలో ఆయా రంగాలలో ఉన్నత శిఖరాలకు చేరిన వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రణాళిక ప్రకారం శ్రమించాలన్నారు. భవిష్యత్తు కలలను కని వాటిని సహకారం చేసుకోవడానికి నిరంతరం పరిశ్రమించాలన్నారు. దీనికి పాఠశాల విద్య పునాది అవుతుందని పలు విషయాలను వివరించారు. ప్రస్తుతం కష్టపడి చదివే విద్యార్థులకు ఎన్నో అవకాశాలు తమ ముందు ఉన్నాయని పేర్కొన్నారు. తమ సామాజిక, ఆర్థిక, కుటుంబ సమస్యలకు కృంగిపోకుండా వాటిని అధిగమించి శ్రమిస్తే ఉన్నత జీవితాన్ని ఆస్వాదించవచ్చని తెలిపారు.కన్న తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తెచ్చి పెట్టాలని తెలిపారు.జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఉత్తమ ఫలితాల సాధనలో ప్రణాళిక ప్రకారం శ్రమించిన ఉపాధ్యాయులను విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆమె అభినందించారు. విద్యతోపాటు క్రమశిక్షణ వినయాన్ని పునికిపుచ్చుకోవాలని అప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అర్జుమంద్ అలీ , విధ్యాశాఖ అధికారి రామారావు , రమణారెడ్డి, సైన్స్ అధికారి వినోద్ ,ఎ ఎస్ వో లు నర్సయ్య ,లింబాద్రి,రాజేశ్వర్ ,కరుణ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు .